## వితంతు మహిళ పింఛన్ సొమ్మును కాజేసిందెవరు..?!

**- 8 నెలల్లో 2 నెలల పింఛన్ మాత్రమే అందిందంటున్న లబ్ధిదారు**

**- బలవంతంగా వేలిముద్రలు వేయించుకొని వెళ్లేవారని ఆవేదన**

ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త





**వితంతు పింఛన్ లబ్ధిదారు షేక్ ఖాజా వహీద, షేక్ ఖాజా వహీదకు గత ఏడాది డిసెంబర్‌లోనే పింఛన్ మంజూరైనట్లు తెలియజేసే ఆధార్ అప్‌డేషన్ హిస్టరీ**

పట్టణంలోని సచివాలయం-4 పరిధిలోని మాస్టర్ సీవీవీ నగర్‌కు చెందిన వితంతు మహిళ షేక్ ఖాజా వహీద పింఛన్ సొమ్మును కాజేశారు. వహీదకు ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్ 25న వితంతు పింఛన్ (ఐడీ: 11200210324) మంజూరు చేసింది. ఆమెకు నాటి నుండి సెప్టెంబర్ నెల వరకు 8 నెలల పింఛన్ అందాల్సి ఉండగా ఎన్నికల కోడ్ సమయంలో 2 నెలలపాటు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అయిన పింఛన్ సొమ్ము మినహా మిగిలిన 6 నెలల పింఛన్ డబ్బు అందలేదని ఆమె అవేదన వ్యక్తం చేస్తోంది. నెలనెలా తన వద్దకు వచ్చి కొందరు ఉద్యోగులు బలవంతంగా వేలి ముద్రలు తీసుకువెళ్లేవారని అయితే పింఛన్ సొమ్ము మాత్రం ఇచ్చేవారు కాదన్నారు. డబ్బులిమ్మని అడిగితే నీకు ఇంకా పింఛన్ మంజూరు కాలేదని మంజూరు కోసమే వేలిముద్రలు తీసుకొంటున్నామని చెప్పేవారని వాపోతోంది. ఇటీవల తాను ఆధార్ కార్డు తీసుకెళ్లి ఒక ఆఫీస్‌లో చూపించగా నీకు గత ఏడాది డిసెంబర్‌లోనే పింఛన్ మంజూరు అయిందని చెప్పారని దీంతో బ్యాంకుకు వెళ్లి ఖాతాను పరిశీలించగా రెండు నెలలకుగాను 6వేల రూపాయల పింఛన్ మాత్రమే జమ అయిందని ఆమె చెబుతోంది. ఇదివరకటి తరహాలోనే ఈనెల 3వ తేదీ కూడా కొందరు రాత్రి 10 గంటల సమయంలో ఇంటికి వచ్చి పింఛన్ ఇస్తామని చెప్పి బలవంతంగా వేలిముద్ర వేయించుకొని వెళ్లారని ఆమె వాపోయింది. తనకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపి పింఛన్ సొమ్మును ఎవరు కాజేశారో వారిపై చర్యలు తీసుకొని పింఛన్ సొమ్మును తనకు ఇప్పించాలని వితంతు మహిళ వహీద వేడుకొంటోంది.

## చెరువు ఆక్రమణ.. చెరువు గట్టున సాగు

**- ఆవులు, మేకలు, గొర్రెల మేతకు ఇబ్బందులు**

అగళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని ఉన్న 70 శాతం చెరువుల్లో అక్రమంగా ఆక్రమించుకుని గట్టు సమీపంలోని భూమిని ఆక్రమించుకుని వ్యవసాయం చేయడం మూలంగా గొర్రెలు, మేకలకు ఆవులకు మేత మేయడానికి స్థలం లేకుండా సాగు చేయడం మూలంగా కాపర్లు ఇబ్బందులు పడుతున్నారు. సొంత భూమి అయితే సాగు చేసుకోవచ్చు కానీ చెరువుకు సంబంధించిన, చెరువు పక్కన, చెరువులో దాదాపు 30 శాతం వరకు ఆక్రమించుకుని రాగి, మిరప, మొక్కజొన్న, జొన్న లాంటి పంటలను రైతులు సాగు చేసుకుంటున్నారని, మండలంలోని కాపరులు అంటున్నారు. మధూడి చెరువులో దాదాపు 30 నుంచి 40 శాతం మేర సాగు చేశారని, అదే విధంగా హనుమనపల్లి, అగళి, పూలపల్లి, తదితర ప్రాంతాల్లో మండలంలో చెరువులు ఎక్కడెక్కడ ఉన్నాయో అక్కడంతా ఇదే తంతు. ఎగువ ప్రాంతంలో వర్షం వస్తే చెరువులో నీరు చేరడానికి ఇబ ్బంది కరం. చెరువు ఆయకట్టులో సాగు చేయడం ఎంత వరకు సమంజసమని, గొర్రెల కాపర్లు ప్రశ్నిస్తున్నారు. 2 నుంచి 3 ఎకరాల్లో సాగు చేస్తే ఏమో అనుకోవరచ్చు కానీ చెరువులో 30-40శాతం వరకు అక్రమంగా సాగు చేయడం మూలంగా మండలంలోని మేకలు, ఎనుములు, గొర్రెలు, ఆవులను మేపడానికి ఇబ్బంది కరంగా మారిం దని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకుని అక్రమంగా చెరువులో సాగు చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

## వినాయక సమితి సభ్యులతో ప్రత్యేక సమావేశం

అగళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



సమితి సభ్యులతో మాట్లాడుతున్న ఎస్ఐ

శనివారం రోజు వినాయక చవితిని పురస్కరించుకుని ప్రతిగ్రామంలోనూ వినాయకమంటపాలను ఏర్పాటుచేసి వినాయకవిగ్రహాలను ఏర్పాటు చేస్తారు. శుక్రవారం అగళి పోలీస్‌స్టేషన్ ఆవరణంలో వినాయక మండపం కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా ఎస్ఐ వీరేష్, ఏఎస్ఐ శ్రీరాములు, ఏఎస్ఐ బషీర్, సమావేశం నిర్వహించారు. ఎస్ఐమాట్లాడుతూ.. వినాయకనిమజ్జనం పూజల పై మాట్లాడారు. నిమజ్జనం సందర్భంగా డిజె అనుమతి లేదని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మేళ తాళాలతో వెళ్లి ఘర్షణ వాతావరణం లేకుండా వినాయక నిమజ్జనం చేసుకోవాలని, ప్రశాంతతకు భంగం కలగకుండా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరారు.

## గణపయ్యలను కొలువుదీర్చడానికి ముస్తాబైన మండపాలు

ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



**పట్టణంలోని 10వ వార్డు పాత బళ్లారి రోడ్డులో సిద్ధమైన వినాయక మండపం**

శనివారం నుండి జరిగే వినాయక చవితి పండుల వేడకలకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గణేష్ మండపాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. పట్టణంలో వీధికి ఒకటి చొప్పున ద ా ద ా ఎ ు 150కుపైగా ప్రదేశాల్లో వినాయక విగ్రహాలను కొలువుదీర్చనుం డగా గ్రామాల్లోనూ ఒక్కో గ్రామంలో ఐదు పది చోట్ల విగ్రహాలను కొలువుదీర్చనున్నారు. ఉరవకొండ ప్రాంతంలో పండుగ ప్రధానంగా 3, 5 రోజులపాటు జరుగనుండగా ఆయా రోజుల్లో పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడానికి ఉత్సవ సమితులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తీ చేశాయి. వివిధ ఆకారాల్లోని వినాయక విగ్రహాలను కొలువుదీర్చి పూజలు చేయడానికిగాను మండపాలను ఆకర్షనీయంగా ముస్తాబుచేసి రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా సీఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.

## గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతులపై ప్రత్యేక సమావేశం

అమరాపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతులపై స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో అమరాపురం ఎంపిపి ఈరన్న, ఎంపిడిఒ భాస్కర్ అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇలు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో వాడవాడలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన వీధుల్లో కానీ చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించాలని సూచించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ కూడా పారిశుద్ధ్యం పనులను సక్రమంగా చేయించాలని సూచించారు. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోను తాగునీటి ఎద్దడి నివారణకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు స్థానిక సర్పంచులు గ్రామ కార్యదర్శుల సహకారంతో తక్షణం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శులు భాస్కర్, మనోహర్‌శర్మ, ఈరన్న, నరేష్‌బాబు, మహేష్, మహిళా కార్యదర్శులు, సర్పంచులు జితేంద్ర, చిత్తన్న, గోవిందప్ప, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల్లో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోండి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు**

ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న చెన్నరాయుడు

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐఅనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గ్రామంలో పనులు చేయకపోయినా చేసినట్లు బినామీ కూలీలను సృష్టించి లక్షలాది రూపాయల అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై జిల్లా ఉన్నతస్థాయి అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక అధికారులు సక్రమంగా విచారణ జరుపడంలేదని జిల్లా అధికారులే పకడ్బందీ విచారణ జరుపాలన్నారు. ఒక్క బూదగవి గ్రామమే కాకుండా అనేక గ్రామాల్లో ఇలాంటి అక్రమాలు జరిగినట్లు తెలుస్తోందని సమగ్ర, పారదర్శక విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధిహామీ అధికారులు కొందరు క్షేత్ర సిబ్బందితో కలిసి అక్రమాలకు పాల్పడ్డారని తెలుస్తోందని ఇలాంటి అక్రమాల కారణంగా నిజమైన కూలీలు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. కూలీలకు ఉపాధి కల్పించడానికి తీసుకొచ్చిన ఉపాధిహామీ పథకం అక్రమార్కులకు ఉపాధి పథకంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి అక్రమాలు రుజువైతే బాధ్యులను తక్షణం ఉద్యోగాల నుండి తొలగించి దోచేసిన సొమ్మును రివకరీ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చెన్నరాయుడు కోరారు.

## సీజినల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు చేపట్టండి

**- సమీక్షా సమావేశంలో ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి**

ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఈఓఆర్‌డీ చంద్రమౌళి

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సీజినల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు చేపట్టాలని ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి సూచించారు. పట్టణంలోని మండల



**హాజరైన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది**

పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి మాట్లాడుతూ మురుగునీటి కాలువలను పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు. ఉరవకొండ మండలం లో జరుగుతున్న పల్స్ సర్వేను 100 శాతం పూర్తీ చేయాలన్నారు. ఇప్పటి వరకు మండలంలో 70.91శాతం మాత్రమే సర్వే పూర్తీ అయిందని మిగిలిన సర్వేను నేటి సాయంత్రంలోగా పూర్తీ చేయాలని ఆదేశించారు. దీంతో సచివాలయ సిబ్బంది ఉరవకొండ పట్టణంతోపాటు, నింబగల్లు, పెద్దకౌకుంట్ల గ్రామాల్లో పల్స్ సర్వేను చేపట్టగా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించా రు. శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయానికి మండలంలోని 23,241 గృహాలకు 17,302 గృహాల పల్స్ సర్వే జరుగగా 74.45 శాతంగా సర్వే నమోదైంది. ఈ సమీక్షా సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమిదా బేగం పాల్గొన్నారు.

## ఘనంగా మహాలక్ష్మి.. గౌరమ్మ వేడుకలు

అగళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



శుక్రవారం కావడంతోపాటు గౌరి పూజను పురస్కరించుకుని మ హిళా భక్తులు ప్రత్యేకంగా గౌరమ్మ పూజ, కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి పూజలను, మారెమ్మ దేవత అమ్మవారి పూజలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రత్నగిరి గ్రామంలో వెలిసిన కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారిని వివిధ రకాల పూలతో, వేపాకులతో అలంకరించారు. శుక్రవారం రోజు గౌరి పండుగ రావడంతో మహిళలు ప్రత్యేకంగా వేకువ జామునే స్నానం ఆచరించి, కొత్త దుస్తులు ధరించి గౌరి పూజల్లో పాల్గొన్నారు. పూజలు మహా మంగళ హారతి అనంతరం రత్నగిరి గ్రామంలో తీర్థ ప్రసాదాల పంపిణీ నిర్వహించి, అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు.

## చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిజేపి సభ్యత్వ నమోదు



**సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజేపి నాయకులు**

మడకశిర సెప్టంబర్ 06 ప్రభాతవార్త;

బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి పిలుపుమేరకు మడకశిరలో శుక్రవారం బిజేపి కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా మండలఅధ్యక్షులు మెలవాయి నారాయణప్ప సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెనుకొండరోడ్డు లోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో రైతులలో కలసి సభ్యత్వ నమోదును ప్రారంభించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ నరే oద్రమోడి రైతులకు కిసాన్ సన్మాన్ పథకంద్వారా ప్రతి నాలుగు నెలలకొకసారి రెండు వేల రూపాయలు అకౌంట్లో వేస్తున్నారని, రైతులకు సబ్సిడీ ద్వారా ట్రాక్టర్లు, యూరియా కాంప్లెక్స్ అందిస్తున్నారని అన్నారు. దేశము, రైతులు బాగుపడాలంటే బిజేపి పార్టీని బలపరచి అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో మహిళా మోర్చాప్రధాన కార్యదర్శి విక్టోరియా రాణి, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంఛార్జ్ డాక్టర్ కెఆర్‌వి.గుప్తా, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రంగయ్య గౌడు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నారాయణప్ప, కిసాన్ మోర్చా అగళి మండల అధ్యక్షులు రవీంద్ర, జనరల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, నరసింహప్ప గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రివర్యులు యస్.రామచంద్రారెడ్డి జయంతి....

**పాల్గొన్న మంత్రి సవిత...**

పెనుకొండ, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:



కీర్తిశేషులు రామచంద్రారెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సవిత

మండలంలో కొండంపల్లి గ్రామంలో కీర్తిశేషులు మాజీ మంత్రి ఎస్.రామచంద్రారెడ్డి జయంతి ఉత్సవాలు ఘనంగా శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి కుమార్తె రాష్ట్ర మంత్రి ఎస్.సవిత పాల్గొన్నారు. నిరాడంబరుడు రాష్ట్ర మంత్రిగా, ఎంపీగా, మంత్రిగా ఎన్నో ఉన్నతమైన పదవుల్లో పనిచేసి తెలుగుదేశం పార్టీ కోసం ఆయన ఎంతో కృషి చేశారని ఆమె ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు.

## రాంప్రసాద్ జగన్ గురించి నీకు ఏమి తెలుసని విమర్శిస్తున్నావు

**-గోరంట్ల మండల జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్**

గోరంట్ల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్ (ఫైల్‌ఫోటో)

జివిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వైసిపి రాష్ట్ర ఎస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి, గోరంట్ల మండల జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్ మండిపడ్డారు. రాంప్రసాద్‌నాయక్‌కి మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాదని వైసిపి అధికారంలో వున్నప్పుడు కరోనా సమయంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఎన్నో సేవలు చేశారని అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు రాష్ట్రం వదిలి హైదరాబాద్‌లో నివసించారని అది మర్చిపోయి జగన్‌ను విమర్శించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వరదలు వస్తే విరాళాలు ఇవ్వాలని కోరుతున్నారని విరాళాల రూపంలో వచ్చిన డబ్బును వరద బాధితులకు అందచేయాలని ఆయన కోరారు. వైసిపి హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి కులమతపార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందచేశారని ఎస్‌సిటిలకు టిటిడి బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించారని, ఉమ్మడిఅనంతపురంజిల్లాలో ముగ్గురుజెడ్‌పిటిసిలు, ఎస్‌టిలకు 50 సంవత్సరాలకే ఫించన్లు అందచేశారని, గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ప్రాధాన్యత ఇవ్వలేదని ఇలా ఎన్నో ఎస్‌టిలకు అవకాశాలు కల్పించిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై రాంప్రసాద్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమని జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్ మండిపడ్డారు.

## 150 మంది రైతులకు ఉచితంగా స్ప్రేయర్ల పంపిణీ

అమరాపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని ఆలదపల్లి గ్రామంలో నూజివీడు సీడ్స్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో 150 మంది రైతులకు స్ప్రేయర్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్ ఎం.ప్రభాకర్‌రావు, సిఒఒ వెంకటరావు, ఆల్ ఇండియా ప్రొడక్షన్ హెడ్ విజయ్‌కుమార్‌పాటిల్, జిఎంఆర్ అలగర్‌స్వామి నేతృత్వంలో ఆలదపల్లి, అనకపల్లి, కె.శివరం, గొల్లహట్టి, తాళ్లకెర, కెంకెర, కర్ణాటక రాష్ట్రం మద్దెవు కళారాజనహల్లి, మంగళవాడ, తుమ్మకుంటే, తదితర గ్రామాల్లో క్రాస్ పత్తి సాగు చేసిన రైతులు విచ్చేశారు. కంపెనీ ఆర్గనైజర్ పరశురాం సింగాడి, సిరా సెంటర్ ఇన్‌చార్జ్ రవిహలకూడే, స్థానిక మాజీ సర్పంచు పాండురంగప్ప, సర్పంచు ఈరన్న, తదితరుల సమక్షంలో స్ప్రేయర్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ఆర్గనైజర్ పరశురాంసింగాడే మాట్లాడుతూ రైతులు సాగు చేసిన క్రాస్ పత్తి పంట ద్వారా అధిక దిగుబడి సాధించడానికి నూతన వంగడాలతో తయారు చేసిన విత్తనాలను నూజివీడు కంపెనీ ద్వారా రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో దాదాపు 300 ఎకరాల్లో క్రాస్ పత్తి పంటను రైతులు సాగుచేసినట్లు ఆయన వివరించారు. రైతుల అవసరాల నిమిత్తం కంపెనీ యాజమాన్యం 150 మంది రైతులకు పంటలకు మందులను స్ప్రే చేయడానికి స్ప్రేయర్లను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం జొన్న, కూరగాయాలు సంబంధించిన నూతన మేలు రకపు విత్తనాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన రైతులను సన్మానించి స్ప్రేయర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉద్యోగులు వై.గిరిరాజ్‌రెడ్డి, బసవరాజ్, మడివాళ, శ్వేత, స్థానిక నాయకులు గిరిరాజ్, మంజుతారక్, ప్రభాకర్, అశోక్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జీవిత బీమా పాలసీలపై జిఎస్టీ వేయడం సరికాదు...

**భీమా వారోత్సవ ముగింపు సమావేశంలో విశ్రాంత వైద్యాధికారి పసుపులేటి సత్యనారాయణ...**

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:



**సమావేశంలో ఆమట్లాడుతున్న విశ్రాంతి వైద్యాధికారి సత్యనారాయణ..**

ఆపదలో కుటుంబాన్ని ఆదుకోవడానికి పాలసీదారులు చేసిన జీవిత భీమా పాలసీల పై జీఎస్టీ వేయ డం సరికాదని విశ్రాంత వైద్యాధి కారి పసుపులేటి సత్యనారాయణ పేర్కొన్నారు. జీవిత బీమా ముగింపు వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని జీవిత భీమా కార్యాలయంలో వారోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశ్రాంత వైద్యాధికారి పసుపులేటి సత్యనారాయణ పాల్గొని జీవిత భీమా ఆవశ్యకతపై విద్యార్థినీ విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఆర్థిక వ్యవస్థలో పరిపుష్టిగా ఉన్న ఏకైక సంస్థ జీవిత భీమా సంస్థ అని పేర్కొన్నారు. ప్రారంభంలో రూ.500కోట్లతో ప్రారంభ మైన జీవిత భీమా సంస్థ నేడు లక్షల కోట్లతో వృద్ధి చెందిందని ఆయన సూచించారు. జీవిత భీమా సంస్థ ద్వారా నిధులతో భారతదేశమంతటా ప్రాజెక్టులు,రోడ్లు, భవనాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాజెక్టులకు వనరులు సమకూర్చిందని ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో దేశం ఆర్థిక వ్యవస్థలో అగ్రగామిగా నిలబడుతుందంటే అది జీవిత భీమా సంస్థ ద్వారానే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రపంచ మార్కెట్లో వడిదుడికలు వలన ఆర్థిక వ్యవస్థ చిన్నాబిన్నం కావడం వలన ఇప్పటికే కొన్ని ప్రైవేటు సంస్థలు ఓట్లు తిప్పేసాయని, మరోకొన్ని ప్రభుత్వ రంగ సంస్థలు కూడా అప్పుల ఊబిలో కూరుకుపోయాయని, ఈ నేపథ్యంలో ఒక పెద్దన్నగా జీవిత భీమా సంస్థ ప్రభుత్వ రంగ సంస్థలను ఆదుకున్నాయని ఆయన చెప్పారు. ప్రతి ఏటా సెప్టెంబర్ ఒకటో తారీకు నుండి ఏడో తారీకు వరకు వారం రోజుల పాటు భారతదేశం అంతటా జీవిత భీమా వారోత్సవాలు జరగడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం జీవిత భీమా బ్రాంచ్ మేనేజర్ లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ సేవతో పాటు ప్రజల ఆర్థిక అవసరాలు అనుగుణంగా వనయవహరిస్తూ ఒక మార్గదర్శిగా జీవిత భీమా సిబ్బందితో పాటు జీవిత బీమా ఏజెంట్లు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సతీష్‌బాబు, పద్మావతి, రోజావతి, ప్రమీలమ్మతో పాటు అభివృద్ధి అధికారులు కె.రవికుమార్, టి.శ్రీనివాసులు, నరేష్ తోపాటు ఏజెంట్లు,ఆయా పాఠశాల విద్యార్థులు , ఉపాధ్యాయులు, జీవిత బీమా సిబ్బంది పాల్గొన్నారు.

## అందరికీ అండగా ఉంటా

**-ఎంపీ బికే.పార్థసారథి..**



**ఎంపీపీ పార్థసారథిని సన్మానిస్తున్న ఉప్పర సంఘం నాయకులు...**

పెనుకొండ, సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అన్ని వేళలా అండగా ఉంటానని హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే.పార్థసారథి అన్నారు. శుక్రవారం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉప్పర సంఘం ఆయనకు చేసిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్బావము నుండి వెనుకబడిన తగరతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేశారన్నారు. ప్రతి కులస్థులకు తమ సమస్యలు చర్చించేందుకు ఒక వేదిక కావాలని, అది ఒక కళ్యాణమండపం అయితే వారికి అన్ని విధాలుగా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పర నియోజకవర్గం నాయకులు గోపాల్, శేఖర్, రామచంద్రప్ప, నల్లప్ప, గంగప్ప, ఆదినారాయణప్ప, నాగప్ప పాల్గొన్నారు.

## పండుగపూట పాపం పని..!

**-కంటైనర్లలో హైటెక్ పశువుల రవాణా**

**-మాటువేసి పట్టుకున్న గోరంట్ల పోలీసులు - 46 పశువులు స్వాధీనం**

**-కంటైనర్ సీజ్, లారీ ఓనర్, డ్రైవర్‌పై కేసు నమోదు**

**-కర్ణాటకలోని తుంకూర్ గోశాలకు పశువుల తరలింపు**

గోరంట్ల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



కంటైనర్‌లో తరలిస్తున్న పశువుల లారీని పట్టుకున్న దృశ్యం

డ ు బ ు ్బ సంపాదన కోసం మానవత్వం మరిచి పవిత్ర పండుగ రోజు సైతం పశువులను కబేళాకు హైటెక్ తరహాలో కంటైనర్లలో తరలిస్తూ సభ్యసమాజం కళ్లు కప్పి రవాణా చేస్తున్న వారిపై మాటు వేసి పట్టుకుని కటకటాలకు పంపించారు గోరంట్ల పోలీసులు, వివరాలు ఇలా వున్నాయి. గోరంట్ల మండలంలోని కొండాపురం క్రాస్ వద్ద శుక్రవారం గుడిబండ ప్రాంతం నుండి అక్రమంగా ఒక కంటైనర్‌లో 46 పశువులను కుక్కి కబేళాకు తరలించేందుకు గోరంట్ల మండలం మీదుగా తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు కొండాపురం క్రాస్ వద్ద గోరంట్ల సిఐ శేఖర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు దాడులు నిర్వహించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో కంటైనర్‌లోని 46 పశువులు వుండగా అందులో 29 ఎనుములు, 4 ఎద్దులు, మిగిలిన లేగదూడలు వున్నట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా కంటైనర్‌ను సీజ్ చేసి లారీ ఓనర్ ఈడిగ మంజునాథ్, డ్రైవర్ ఆసిఫ్‌లపై కేసు నమోదు చేశారు. పశువులను కర్ణాటకలోని తుంకూర్ గోశాలకు తరలించినట్లు సిఐ తెలిపారు.

## పారిశుద్ధ్య పనులు చేపట్టిన సర్పంచు యంజారేగౌడ్

గుడిబండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



తాగునీటి పైపులైనులకు మరమ్మత్తులు చేస్తున్న సర్పంచు

మండల పరిధిలోని సిసిగిరి గ్రామంలో సర్పంచు డిఎల్ యంజారేగౌడ్ గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈసందర్భంగా గ్రామంలో పరిశుభ్రంగా ఉన్న పరిసరాల్లో పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేపట్టారు. అలాగే తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా తాగునీటి పైప్‌లైనులకు మరమ్మత్తులు చేయించారు. అదే విధంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలని ఇళ్లలోకి దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలను కోరారు.

## లేపాక్షిలో గర్భవతులకు పౌష్టికాహారం

లేపాక్షి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భవతులకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో దాదాపు 75 మంది మహిళలకు పౌష్టికాహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భవతులు, చైర్మన్ రామానందన్ మిత్రులు పాల్గొన్నారు.

## సుఖశాంతులతో వినాయక చవితి నిర్వహించుకోవాలి

పుట్టపర్తి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త



జిల్లా ఎస్‌పి వి.రత్న

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రజలు సుఖశాంతులతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పర్వదినాన్ని నిర్వహించుకోవాలని జిల్లా ఎస్‌పి వి.రత్న పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా ప్రజలకు చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. వినాయక చవితి ప్రజలందరికి సకల శుభాలు చేకూరాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, విఘ్నాలు తొలిగిపోయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందుడుగు వేయాలని అభిలాషించారు. వినాయక చవితి వేడుకలు గణేష్ నిమజ్జనంకార్యక్రమాలు ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయకులను పూజించుకోవాలని కోరారు.

08ATP27_08ATP27.qxd 06-09-2024 PM 11:01 Page 1



## జిపిఎస్ కలిగిన వాహనాలకు మాత్రమే ఇసుక పంపిణీ

**- ధర్మవరం ఆర్డిఓ వెంకటరామిరెడ్డి**

దర్మవరం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక నుంచి నూతన ఇసుక విధానం అమల్లోకి ఉంటుందని, జిపిఎస్ కలిగిన వాహనాలకు మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని త్వరలో ఇసుక రవాణా పంపిణీ చేసే తేదీని ప్రకటించడం జరుగుతుందని ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇసుక వినియోగదారులకు బుకింగ్, రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేస్తున్నామన్నారు. ఇసుకను కేవలం స్టాక్ పాయింట్ల నుంచి మాత్రమే తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం సిసి రేవు వద్ద, ముదిగుబ్బ మ ండలం పిసి రేవు వద్ద మాత్రమే ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇసుక ను రవాణా చేసే వాహనాలు జీపిఎస్‌తో అనుసంధానమై ఉండాలని తెలిపారు. అలా ఉంటేనే ఇసుక అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక పంపిణీ చేస్తామని తెలిపారు. ఇసుక కావాల్సిన వారు ముందుగా ఆన్‌లైన్‌లో మాత్రమే అమ్మకాలు జరపడం జరుగుతుందని ప్రతిరోజు నిర్దిష్ట సంఖ్య ప్రకారం మాత్రమే ఇసుక ఇవ్వబడుతుందన్నారు. ఇసుక రవాణా పాయింట్ వద్ద తప్పనిసరిగా సిసి కెమెరాలు ఉంటాయని తెలిపారు. కావున ప్రభుత్వం జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారమే ఇసుక పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఇసుక వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## హోరాహోరీగా క్రికెట్ పోటీలు

**- అటల్ బిహారీ వాజ్ పేయి క్రికెట్ టోర్నమెంట్‌కు విశేష స్పందన**

దర్మవరం రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



క్రికెట్ పోటీలలో గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో జరుగుతున్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. శుక్రవారాం జరిగిన ఐదు మ్యాచ్‌ల్లో పది జట్లు పాల్గొన్నాయి. మొదటి మ్యాచ్ బిగ్ డాడీ ధర్మవరంకి ఎలెవన్ లాగాన్స్ మధ్య జరిగాయి, బిగ్ డాడీ ధర్మవరం మీద ఎలెవన్ లగాన్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందారు. రెండవ మ్యాచ్ రొద్దం టీంకి ఆర్కే 11 టీంకి మధ్య జరగగా ఆర్కే 11 టీం మీద రొద్దం టీం 51 యొక్క పరుగులు తేడాతో గెలుపొందింది. మూడవ మ్యాచ్ రొళ్ల టీచర్స్ టీంకి స్పార్టనస్ టీం మధ్య జరగగా రొళ్ల టీచర్స్ మీద స్పార్టనస్ టీం 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. నాలుగో మ్యాచ్ ఎగ్ రైస్ పిటిపి టీంకి ధర్మవరం వన్ టౌన్ పిసికి మధ్య జరగగా ధర్మవరం వన్ టౌన్ పిసి మీద ఎగ్ రైస్ పిటిపి టీం 13 పరుగుల తేడాతో గెలుపొందింది. ఐదవ మ్యాచ్ పోట్ల మర్రి టీంకి ధర్మవరం కట్టే కింగ్స్ టీం మధ్య జరగగా పోట్ల మర్రి టీం మ ఈద ధర్మవరం కంటే కింగ్స్ టీం 27 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ ఐదు మ్యాచుల్లో తమప్రతిభను చూసిన ఎలెవెన్ లగాన్స్ బుట్ర బాబు, రొద్దం రాజేష్, స్పార్టనస్ సోమశేఖర్, ఎగ్‌రైస్ పిటిపి పి భరత్, ధర్మవరం కట్టే క ఇంగ్స్ పెద్దన్న అనే ఐదుగురు ఆటగాళ్లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కార్యాలయ సిబ్బంది హరీష్, బిజెపి నాయకులు డోలారాజారెడ్డి, డిచెర్లోపల్లి నారాయణస్వామి, అంబటి సతీష్, ఎర్రజోడు లోకేష్, జింక చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో వినాయక చవితి పండుగ కొనగోళ్ల సందడి

**- కిటకిటలాడిన క్లాక్‌టవర్, తెలుగుతల్లి, వైఎస్ఆర్ విగ్రహం సర్కిళ్లు**

**- పూజా సమాగ్రి ధరల పెరుగుదలతో సామాన్యులకు ఇబ్బందులు**

ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



ఉరవకొండలోని క్లాక్‌టవర్, ప్రధాన కూడళ్లలో పూజా సామాగ్రిను కోనగోలు చేస్తున్న ప్రజల దృశ్యం

సర్వ విఘ్నాలు దూరం చేసే వినాయక చవితి పండుగను ప్రజలు వైభవంగా జరుపుకొంటున్నారు. శనివారం జరిగే పండుగకు నిత్యవసర వస్తువులు, పూజా సామాగ్రి, కూరగాయలు కొనగోళ్లతో శుక్రవారం పట్టణంలోని క్లాక్‌టవర్, తెలుగుతల్లి, వైఎస్ఆర్ విగ్రహం సర్కిళ్లు కిటికిటలాడుతూ కనిపించాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలతో పాటు పలుచోట్ల మట్టి విగ్రహాలు కూడా అమ్మకానికి పెట్టగా మట్టి విగ్రహాలకు డిమాండ్ కనిపించిం ది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాల ధరలు అమాంతం పెరిగిపోవడం, ఆ విగ్రహాలు పర్యావరణానికి హాని చేకూరుస్తాయని విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు జరుగుతుండటమే ఇందుకు కారణమైంది. నిత్యవసర వస్తువులు మొదలు, పూజా సామాగ్రి, కూరగాయల ధరలు చుక్కలనంటడంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ప్రభుత్వం ధరల నియంత్రణకు చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేయడం కనిపించింది. అయితే బట్టల దుకాణాలు వ్యాపారాలు లేక వెలవెలబోయాయి. ఇప్పుడు కురిసిన వర్షాలు నెలన్నర ముందు కురిసి ఉంటే వినాయక చవితి పండగ మరింత ఘనంగా ప్రజలు జరుపుకునే వారని తెలుస్తోంది. విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలతో సరైన సమయంలో సంవృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రజలు వేడుకొంటున్నారు.



కిటకిటలాడుతున్న ప్రధాన రహదారి

## ఆముదం పంట చీడపీడల నివారణకు సస్యరక్షణ పద్దతులు అనుసరించాలి

**-కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త శిరీష**

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



ఆముదం పంటను ఆశించిన నామాల పురుగు,లద్దెపురుగు అశించిన దృశ్యం

వర్షాలు అధిక ంగా కురిసిన నేపథ్యంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో వర్షాధారంగా ఆముదం పంటను 82,800 ఎకరాల్లో సాగు చేస్తున్నారని, అయితే ఇటీవల వర్షాలు అధికంగా కురియడంతో ఆముదం పంటను నామాల పురుగు అశించే అవకాశం ఉందని, చీడపీడలు పంటను అధికంగా అశించడం వల్ల దిగుబడులు తగ్గే అవకాశం ఉందని సస్యరక్షణ శాస్త్రవేత్త శిరీష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అముదం పంటను సెప్టెంబర్ మాసంలో నామాల పురుగు, లద్దెపురుగు ఆశించే అవకాశం ఉందని, దీనివలన అముదం పంట ఆకులను చీడపీడలు తినేయడం వల్ల కేవలం ఈనెలలు మాత్రమే మిగుతాయని, దీనివల్ల పంట దిగుబడులు తగ్గిపోతాయని తెలిపారు. కెవికె ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు,కుందుర్పి మండల వ్యవసాయాధికారి మహేష్‌లతో కలసి తెనగల్లు గ్రామంలో క్షేత్రస్థాయి పర్యటనలో నామాల పురుగు, లద్దెపురుగు అశించినట్లు గుర్తించామని, చీడపీడలు తొలిదశలోనే ఉన్నపుడు సస్యరక్షణ పద్దతులు చేపట్టాలని, లేనిపక్షంలో పంటకు తీవ్రనష్టం కలుగుతుందని తెలిపారు. కనుక రైతులు యాజమాన్యపద్దతులు పాటించి పంటలను రక్షించుకోవాలని సూచించారు. పురుగు తొలిదశలో ఉన్నపుడు బిటి యాక్రో లేదా వేపనూనెను ఎకరానికి ఒక లీటరు, పురుగు పెద్దదిగా ఉంటే మామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు, లేదా నోవాల్యూరాన్ 200 మిలీ ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలపి పిచకారి చేయాలని సూచించారు.అంతేకాకుండా వర్షాలు అధికంగా ఉండటంతో బూజు తెగులు కూడా అశించే అవకాశం ఉందని, దీనివలన అముదం గింజలు గోదుమరంగు మచ్చలు ఏర్పడి, తెగులు సోకి, కాయలు మెత్తబడి కుళ్లి రాలిపోయే అవకాశం ఉందని తెలిపారు.లీటరు నీటికి ఒక గ్రాము, కార్బెండిజిమ్ లేదా ప్రియాక్సాల్ ఒక మిల్లిలీటరు కలిపి మొక్క అన్ని భాగాలు తడిచేలా పిచకారి చేయాలని సూచించారు. వర్షం తగ్గిన మరోసారి పిచకారి చేయాలని సూచించారు. వర్షాలు తగ్గాక నేలలో తడి ఉన్నపుడు 20 కిలోల యూరియా, 10 కిలోల పోటాష్‌ను పైపాటుగా వేసినట్లయితే నష్టాన్ని కొంతవరకూ తగ్గించుకునే అవకాశం ఉందని తెలిపారు.రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించి పంటలను రక్షించుకోవాలని సూచించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహితలకు ఘన సన్మానం

**- వజ్రకరూరులో స్వర్ణలత, చాబాలలో రాజేష్‌ను సన్మానించి జ్ఞాపికలు అందజేత**



వజ్రకరూరులో ఉత్తమ అవార్డు గ్రహిత స్వర్ణలతను సన్మానిస్తున్న దృశ్యం,



చాబాలలో ఉత్తమ అవార్డు గ్రహిత రాజేష్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వజ్రకరూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత, చాబాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్జీటీ రాజేష్‌ను ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, తోటి ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. వజ్రకరూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సన్మాన కార్యక్రమానికి సర్పంచ్ మోనలిసా, ఎస్ఎంసీ ఛైర్మెన్ నరేష్, ఆదర్శ పాఠశాల ఎస్ఎంసీ ఛైర్మెన్ ఇదాయతుల్లా, టీడీపీ సీనియర్ నాయకులు మన్నెం ప్రకాష్ తదితరులు ముఖ్య అతిధులుగా హాజరై అవార్డు గ్రహిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణలతను షాలువాకప్పి పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సర్పంచ్ మోనలిసా రాజు పాఠశాలలోని ఇతర ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పులికొండ, పట్టా ఖాజాపీరా, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

**చాబాలలో..** చాబాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత ఎ.రాజేష్ దంపతులను షాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సర్పంచ్‌తోపాటు ఎస్ఎంసీ, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ వర్కర్లు కూడా ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌సీ ఛైర్మెన్ నరేష్, వైస్ ఛైర్మెన్ కవిత, వార్డు సభ్యుడు లాలు, గ్రామ పెద్దలు రామచంద్ర, లేపాక్షి తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

అగళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జోనల్ ఇన్‌చార్జ్

కిసాన్‌మోర్చ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా మడకశిర మండలం అధ్యక్షులు మెడవాయి నారాయణప్ప అధ్యక్షతన కిసాన్‌మోర్చ మడకశిరలోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నరేంద్రమోదీ పనితీరును, అభివృద్ధిని చూసి పథకాలకు ఆకర్షితులై బిజెపి సభ్యత్వం తీసుకోవడానికి సభ్యులు ముందుకు వస్తున్నారని తెలిపారు. రైతులకు పిఎం కిసాన్ కింద 3 నెలలకోసారి డబ్బును రైతుల ఖాతాల్లో వేస్తున్నారని, సబ్సిడి ధరలతో ట్రాక్టర్లు, యూనియా, కాంప్లెక్స్‌లు అందిస్తున్నారని, బిజెపి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని కొంత మంది రైతులు సభ్యత్వ నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ మోర్చ ప్రధాన కార్యదర్శి విక్టోరియా రాణి, కిసాన్‌మోర్చ అసెంబ్లీ ఇన్‌చార్జ్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రంగేగౌడ్, జిల్లా కార్యదర్శి రమేష్, మండల అధ్యక్షులు నారాయణప్ప, అగళి మండల అధ్యక్షులు రవీంద్ర, జనరల్ సెక్రెటరీ లక్ష్మినారాయణ, నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వ్యాయామోపాధ్యాయుడుగా కిరణ్‌చౌదరికి సన్మానం

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



ఉత్తమ వ్యాయామోపాధ్యాయులుగా కిరణ్ చౌదరిని సన్మానిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఉన్నత పాఠశాల (నార్త్) లో వ్యాయామోపాధ్యాయుడుగా పనిచేస్తున్న కిరణ్ చౌదరికి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌తో పాటు అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మినారాయణ, శాసనసభ్యులు దగ్గుపాటి వెంకట ప్రసాద్; జిల్లా పరిషత్ ఛైర్మన్ గిరిజమ్మ,డిప్యూటీ మేయర్ విజయభాస్కర్‌రెడ్డి, విద్యాశాఖ అధికారి వరలక్ష్మిలు పాల్గొని అవార్డు గ్రహీతను ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఉత్తమ అవార్డును అందుకున్న కిరణ్ చౌదరిని తండ్రి రాజశేఖర్‌చౌదరి, సోదరుడు కిశోర్‌కుమార్‌చౌదరి, సతీమణి వినయ,సెలీనా చౌదరి, మెర్సీ హర్షిణి, హేమంత్ చౌదరి తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

## పర్యావరణ పరిరక్షణకు వినాయకుని మట్టి విగ్రహాలను పూజిద్దాం..!

**- గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవరాజేంద్రస్వామి - జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ**



మట్టి వినాయకుల పంపిణీను రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న దృశ్యం



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

పర్యావరణ పరిర క్షణకు ప్రతిఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహాలను పూజించాలని ప్రసిద్ధ గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగ ద్గురు డా॥కరి బసవరాజేంద్రస్వామి పిలుపునిచ్చారు. జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టి.పవన్‌కుమార్, టి.సుమలత దంపతుల సహకారంతో ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ఆయనతోపాటు రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర ్భంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి పలువురికి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవరాజేంద్రస్వామి మాట్లాడుతూ జై కిసాన్ ఫౌండేషన్ ఎంతో మంచి కార్యక్రమాన్ని చేపట్టిందని సంస్థ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్‌ను అభినందించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విగ్రహాలకు వేసిన రంగులు పర్యావరణానికి హాని కలుగజేసి వాటిని నిమజ్జనం చేసిన నీటిని కలుషితం చేస్తాయన్నారు ఈ కార్యక్రమంలో గీతా ప్రచారక్ దివాకర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు జి.కె.శ్రీధర్. టి.గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే ఉలవలను రైతులు సద్వినియోగం చేసుకోండి

**- ఏఓ వీరనరేష్**

గుడిబండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



ఏఓ వీరనరేష్

ఖరీఫ్ 2024 సీజన్‌లో మండలంలోని రైతులు పొలాలను దుక్కి చేసుకొని పంటలు వేయని రైతులకు ప్రత్యామ్నాయ పంటగా ఉలవలను ప్రభుత్వం 80 శాతం సబ్సిడితో రైతులకు అందిస్తోందని మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉలవలు అవసరమైన రైతులు, రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకుని, నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఉలవలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 870 రూపాయలు విలువ చేసే 10 కిలోల ఉలవలను 80 శాతం సబ్సిడితో రైతులకు 174 రూపాయలకే పంపిణీ చేయడం జరుగుతుందని, కావున మండలంలోని దుక్కిదున్ని పంట వేయని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కూటమి నాయకులకు మట్టి విగ్రహాలు అందించిన కుమ్మరి సంఘం నాయకులు రాఘవేంద్ర

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



వినాయక విగ్రహాలను అందజేస్తున్న దృశ్యం

వినాయక చవితి సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ కూటమి నాయకులు అయినటు వంటి తేదేపా ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు జనసేన ఇన్‌చార్జ్ చిలకం మధుసూధన్‌రెడ్డి, బాజాపా ఇన్‌చార్జ్ హరీష్‌బాబు లకు ధర్మవరం నియోజకవర్గ కుమ్మరి సంఘం యువసేన నాయకులు కానిండ్ల రాఘవేంద్ర మట్టి విగ్రహానలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు కార్యదర్శి రంగనాథ్, కోశాధికారి కానిండ్ల నాగరాజు, దామోదర్, తిప్పయ్య, నగేష్ పాల్గొన్నారు.

## అనంతపురంలో పోటాపోటీగా జరుగుతున్న దిలీప్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ దృశ్యాలు















